రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# అనుమతులు లేని కట్టడాలు కూల్చివేత



**కొడంగల్, ఫిబ్రవరి 23(ప్రభాతవార్త :** అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇంటి గోడను మున్సిపల్ అధికారులు జెబిసి సహాయంతో తొలగించారు. కొడంగల్ మున్సిపాలిటి పరిధిలోని ఓ వెంచర్‌లో(తాండూర్ రొడ్డు) అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇంటి గోడను మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ దగ్గరుండి మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఇంటి నిర్మాణానికి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు

అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇంటి గోడను దగ్గరుండి కూలగొట్టిస్తున్న కమిషనర్

# క్రమ శిక్షణ దిశగా..

- డిసిసిలకు ఏఐసిసి క్లాస్
- విచ్చలవిడి స్వాతంత్ర్యం, మితిమీరిన భావ ప్రకటన స్వేచ్ఛకు చెక్ పెట్టాలని ఆదేశం
- స్థానిక నాయకత్వం ప్రజలతో మమేకమయ్యేలా పర్యవేక్షించాలని దిశానిర్దేశం
- కార్యకర్తల మధ్య సమన్వయం ఐక్యత పార్టీ బలానికి కీలకమని స్పష్టీకరణ
- బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కార్యాచరణ ప్రణాళికలు



రాహుల్‌ను ప్రధానిని చేయటమే లక్ష్యంగా ఇరు రాష్ట్రాల డిసిసి అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని భట్టి పిలుపు



భట్టికి స్వాగతం పలుకుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనన్య

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తెలుగు రాష్ట్రాల డిసిసి అధ్యక్షుల పది రోజుల శిక్షణ శిబిరంలో మూడవ రోజు ప్రధానంగా గ్రామస్థాయి నుంచి పార్టీ బలాన్ని పెంపొందించడం లక్ష్యంగా సాగింది. నాయకులు స్థానిక ప్రజలతో సమన్వయం, నాయకత్వ నైపుణ్యాలు, పార్టీ నిర్మాణ పునర్వ్యవస్థీకరణపై సోమవారం నాటి సమావేశాలల్లో దృష్టి సారించారని తెలిసింది. టిపిసిసి, ఏఐసిసి నాయకులు, జిల్లా స్థాయి డిసిసి అధ్యక్షులు పాల్గొని, బూత్, మండల్ స్థాయిలో స్థానిక వ్యూహాలను అమలు చేయడంపై చర్చించినట్లు సమాచారం. పార్టీ స్థానిక నాయకత్వం, కార్యకర్తల ప్రోత్సాహం, ప్రజలతో మమేకత వంటి అంశాలపై మరింత దృష్టి కేంద్రీకరించారలని దిశానిర్దేశం చేశారు. కేవలం శిక్షణ కార్యక్రమమే కాకుండా, రాబోయే ఎన్నికలకు కేంద్రీకృత వ్యూహంగా.. గ్రామస్థాయి పార్టీ పునర్నిర్మాణానికి ఈ వేదిక ద్వారా పిలపునిస్తున్నారు. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీలో కిందిస్థాయి నుంచి బడా నేతల వరకు విచ్చలవిడి స్వాతంత్ర్యం, మితిమీరిన భావ ప్రకటన స్వేచ్ఛ, అధిష్టానాన్ని ధిక్కరించడం, బాధ్యతారాహిత్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. ఇకపై పాత మిగతా 3లో



# ఆదుకోండి

## రేషన్ లేదు..ఇల్లు లేదు.. తోడుగా ఎవరూ లేరు

**ప్రతిసారి రూ. వెయ్యి ఖర్చు చేసి ఆటోలో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా**

**ప్రజావాణిలో దివ్యాంగుడి గోడు**

**రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త:** రేషన్ బియ్యం అందడం లేదని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కాటేదాన్‌కు చెందిన దివ్యాంగుడు జహంగీర్ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ మెట్లెక్కారు. ప్రజావాణిలో తన గోడు వెళ్లబోసుకున్నాడు. తనకు తోడుగా ఎవరూ లేని పరిస్థితిలో ఆటో కిరాయికి తీసుకొని ప్రతిసారి వెయ్యి రూపాయలు ఖర్చు చేస్తూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆయన వాపోయారు. అన్ని అర్హతలు మిగతా 2లో

# ఉల్లాసంగా ఉత్సాహంగా..





**డిసిసి అధ్యక్షుల సెమినార్ షెడ్యూల్ ఇలా..**

- 8 గంటల వరకు వ్యాయామం, యోగా
- అల్పాహారం తర్వాత 9.30 నుంచి తరగతులు
- 11 గంటలకు టీ బ్రేక్
- మధ్యాహ్నం లంచ్ బ్రేక్ కేవలం గంట వ్యవధి మాత్రమే..
- 2 గంటల నుంచి 7 వరకూ తరగతులు పునఃపారంభం
- అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు
- అందుబాటులో వైద్య బృందాలు, మందులు
- హైదరాబాద్ నుంచి వచ్చిన క్యాటరింగ్ సిబ్బందితో రుచికరమైన వంటకాలు
- రోజూ మధ్యాహ్నం, రాత్రికి మాంసాహారం



**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరాలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. 10 రోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో మూడో రోజైన సోమవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై డిసిసి చీఫ్‌లకు క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. శిక్షణా శిబిరంలో రోజూ ఉదయం 6 గంటలకు నిద్ర లేచిన తర్వాత 8 గంటల వరకు కఠోర మిగతా 2లో



# పల్లె ప్రగతికి ప్రాణం పోస్తా

**రూ. 10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన కొత్త సర్పంచ్‌లకు సరికొత్త కానుకగా గ్రామీణ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సమస్యలను తీర్చే విధంగా ఈ నిధులు మంజూరు అయ్యాయని వెల్లడించారు. పలు గ్రామాలలో తాగునీటి సమస్యలు, పాఠశాలల మరమ్మత్తులు, కాలువల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, వంతెనల మరమ్మత్తులు, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు వంటి కార్యక్రమాలకు ఈ నిధులను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా గ్రామాలలో కలిపి మొత్తం రూ. 10 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినప్పటికీ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

అదేవిధంగా మున్సిపాలిటీలో కూడా ఓటర్లు దీవించి తమకు అవకాశాన్ని ఇచ్చారని, త్వరలో వార్డులవారీగా అభివృద్ధి చేపడుతానని వెల్లడించారు. అభివృద్ధి విషయంలో పార్టీల తేడాను చూడనని, బిజెపి కౌన్సిలర్ ప్యాట అశోక్ అడిగిన వెంటనే వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు అంగీకరించానని స్పష్టం చేశారు. ప్రజల తీర్పును తాము ఎప్పుడూ గౌరవిస్తామని, వారి నిర్ణయం మేరకే ముందుకు నడుస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ముఖ్యంగా సర్పంచ్ ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ వైపు ఓటర్లు నిలబడి ప్రజల భారీ మద్దతుతో కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేసి విజయం సాధించాలని అదేవిధంగా మీడియా సహకారం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు సంతోషం వ్యక్తం చేశారు.

**ప్రగతి వెలుగులు ఇలా..**

ఫరూక్ నగర్ మండలంలో పంచాయతీరాజ్ భవనానికి 25 లక్షలు, సీఎస్కే లో ఏడు సీసీ రోడ్ల నిర్మాణానికి 14 లక్షలు, కొత్తూరు మండలంలో ఇనుముల నర్వ, జేపీ దర్గా మధ్య సిసి రోడ్డు నిర్మాణానికి రెండు లక్షలు, పంచాయతీరాజ్ భవనానికి 25 లక్షలు, ఇనుములనర్వలో ఆరు సిసి రోడ్లకు 12 లక్షలు, కొందుర్గు మండలంలో పిడబ్ల్యుడి రోడ్డు నుంచి రేగడి చిలకమర్రి వరకు రహదారి నిమిత్తం 45 లక్షలు, తంగేళ్లపల్లి నుంచి విశ్వనాథ్పూర్ మీదుగా చిలకమర్రి కి వీటి రోడ్డు నిమిత్తం 2.20 కోట్లు, రేగడి చిలకమర్రి పరిధిలో రెండు రహదారుల నిమిత్తం కోటి రూపాయలు, నందిగామ మండలంలో అంతేనా మరమ్మత్తులు నిమిత్తం 45 లక్షలు, వీర్లపల్లి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిమిత్తం 1.15 కోట్లు, వీర్లపల్లి నుంచి పెట్టి ల్యామినేషన్ వరకు రహదారి నిమిత్తం 3.50 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మొత్తంగా రూ. 10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు.




ఇంటర్ పరీక్షకు అరకొర వసతులతో సిద్ధమవుతున్న కొడంగల్ ప్రభుత్వ జూనియర్‌నకాలేజీ

# నేల రాతలేనా!

- ఇంటర్ కేంద్రాల్లో తప్పని ఇక్కట్లు
- 10 కళాశాలలకు ఒకే సెంటర్ ఏర్పాటు
- పరీక్ష రాయనున్న 937 మంది విద్యార్థులు
- 650 మందికి మాత్రమే బెంచీలు
- మిగిలిన వాళ్లంతా కింద కూర్చోవాల్సిందేనా!

**కొడంగల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఈనెల 25 నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల స్థాయికి మించి సెంటర్ కేటాయించడంతో ఇబ్బందులు కలుగనున్నాయి. కొడంగల్ ప్రభుత్వ జూనియర్‌న కళాశాలలో మొత్తం 10 కళాశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, గ మిగతా 2లో, హకీంపేట్,

# నిన్ను వదల వదల బొమ్మాళీ

**బదిలీ చేసినా మూడు వారాలుగా కదలని డాక్టర్**



- ఆర్డర్లు తీసుకోకుండా విధులు నిర్వహిస్తున్న వైనం
- పట్టించుకోని వైద్య ఉన్నతాధికారి
- సాక్షాత్తు డిఎంఅండ్ హెచ్ఓ ఉత్తర్వులు బేఖాతర్
- బూర్గుల ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం వివాదంలో ముగ్గురు బదిలీ
- ఇద్దరు సిబ్బంది మాత్రమే రిలీవ్

**షాద్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** వదల బొమ్మాలి నిన్ను వదల అన్న అరుంధతి సినిమా డైలాగ్ ఈ ఆసుపత్రికి వర్తిస్తుందేమో..!? రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ ఫరూక్ నగర్ మండలం బూర్గుల ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సిబ్బంది మధ్య చేలరేగిన వివాదం అందరికీ తెలిసిందే. ఈ వివాదం నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి లలితాదేవి ఒక విచారణ బృందాన్ని నియమించి తదుపరి నివేదిక ఆధారంగా ముగ్గురిపై బదిలీ వేటు వేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాఘవేందర్, అదేవిధంగా సూపర్వైజర్ అమృత, రెండవ ఏఎన్ఎం శ్రీలతలను స్థానచలనం కల్పిస్తూ ఫిబ్రవరి 5వ తేదీన రంగారెడ్డి జిల్లా వైద్యశాఖ అధికారిని లలితా దేవి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే సూపర్వైజర్ అమృత అదే విధంగా రెండవ ఏఎన్ఎం శ్రీలత ఇరువురికి బదిలీ ఉత్తర్వులు అందగానే వారు నిబంధనల ప్రకారం రిలీవ్ అయ్యారు. వారికి బదిలీ జరిగిన చోట వెళ్లి రిపోర్ట్ చేశారు. అయితే డాక్టర్ రాఘవేందర్ మాత్రం సెలవులో వెళ్తున్నట్లు సిబ్బందికి చెప్పి వెళ్లిపోయాడు. మళ్లీ మూడు రోజుల తర్వాత వచ్చి సెలవు లేదు ఏమి లేదు అని రిజిస్టర్లో సెలవుల స్థానంలో కూడా సంతకాలు పెట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం బదిలీ ఉత్తరువు ఆర్డర్ తీసుకోకుండా కాలయాపన చేస్తూ తనకేమి పట్టనట్టుగా ఉన్నతాధికారుల ఆర్డర్ బేఖాతర్ చేశారు. వాస్తవానికి ఈ అంశం కలెక్టర్ దృష్టిలో కూడా పెట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య అధికారిని ఈ బదిలీ చేశారు. అయితే బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వదిలి పెట్టె ప్రసక్తే లేదని డాక్టర్ రాఘవేందర్ తన సిబ్బంది ముందు చెబుతున్నట్లు సమాచారం. వదల బొమ్మాలి వదల అన్న చందంగా ఈ డాక్టర్ వ్యవహారం తయారవడంతో స్థానికంగా ఉన్న షాద్ నగర్ పైఅధికారులు కూడా ఏం చేయాలో తెలియక తల పట్టుకుంటున్నట్లు తెలిసింది. ఆసుపత్రిలో మహిళా సిబ్బందిపై దురుసు తనంగా మిగతా 2లో

# ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

**మూడు వారాలు ఆలస్యంతో బారులు తీరిన అర్జీదారులు**



దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. మున్సిపల్ ఎన్నికల కోడ్‌తో, అదే విధంగ కీసరగుట్ట బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గత మూడు వారాల నుంచి కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం రద్దు కావటంతో సోమవారం నాడు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు కలెక్టరేట్‌కు విచ్చేసి దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి, డిఆర్‌ఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతిలకు అందజేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ప్రజావాణిలో 150 దరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులు అందినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎలాంటి జాప్యం చేయకుండ వెంటనే పరిశీలించి విచారించి వాటిని పరిష్కరించాలని సూచించారు. జిల్లాలోని ప్రజలు ఎంతో వ్యయప్రయాసాలకు ఓర్చి వారి సమస్యలను పరిష్కరిస్తారన్న నమ్మకంతో ప్రజావాణిలో అధికారులకు తెలుపటానికి ప్రజలు వస్తున్నారన్నారు. వారి సమస్యలను పరిష్కరించి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తిరస్కరించే దరఖాస్తులను కూడ వాటికి కారణాలు తప్పనిసరిగా వివరంగా ఆర్జీదారులకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. మిగతా 2లో

# ఆదరణ పెరుగుతోందనే దమనకాండ

**అరెస్ట్‌లపై బిజెపి నేతల నిరసన**



**కొత్తూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపుమేరకు కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం బిజెపి ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. కొత్తూరు మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు అమడాపురం రణధర్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇటీవల కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కొత్తపల్లి వెంకటరమణారెడ్డి నివాసంపై జరిగిన దాడిని ఖండిస్తూ, ఆయనను పరామర్శించేందుకు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ కోకన్వీనర్ అమడాపురం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నదని విమర్శించారు. బీజేపీపై ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో దమనకాండకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్ని నిర్బంధాలు చేసినా బీజేపీ పోరాటం ఆపేది లేదని, ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భవన్ల మాణిక్యం, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ మంగళ రమేష్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోసిగి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్‌కు జెఏసి సత్కారం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికలలో గెలుపొంది చైర్మన్‌గా ఎన్నికైన అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, కౌన్సిలర్ గౌస్ లను షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ షాద్ నగర్ తాలూకా ఆధ్వర్యంలో తాలూకా జేఏసీ చైర్మన్ ఎం జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి కరుణాకర్, గ్రంథాలయ శాఖ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, బాదేపల్లి సిద్ధార్థ, అర్జునప్ప, టెలిఫోన్ వెంకటయ్య, హెల్త్ అడ్వైజర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, గోర్ల రాము, ఆర్టీసీ అర్జున్ కుమార్, వీరమల్లు బాలస్వామి, ఎర్ర నర్సింలు, భీశ్వ కృష్ణయ్య, మందారం నరసింహులు, రాజేష్ లు మున్సిపల్ లో నూతనంగా ఎన్నుకున్న చైర్మన్ వైస్ చైర్మన్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



10వ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను పరిశీలిస్తున్న అధికారులు

## పాఠశాలల్లో రికార్డుల తనిఖీ

**కేశంపేట ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు కేశంపేట మండలం కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలనను సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల జీహెచ్ఎం ఆధ్వర్యంలో టీం మేనేజర్ సబ్జెక్టుల వారీగా మార్కులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బృందం ప్రతి అంశాన్ని పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాళ్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యావతి, టీం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొని సూచనలు అందించారు. విద్యార్థుల మూల్యాంకనం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండాలి

**కేశంపేట ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముల్తుంకర్ శివాజీ. మెనూ ప్రకారమే భోజనాన్ని వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, మెనూ ప్రకారమే భోజనాన్ని వడ్డిస్తున్నారు కానీ తాగేందుకు మంచినీటి సౌకర్యం లేదని విద్యార్థులు శివాజీకి తెలియ జేసినట్లు వారు తెలిపారు. అక్కడ వండిన వంటకాలను శివాజీ రుచి చూశారు. అన్నం కూరగాయలు కట్టెలా పోయి మీద వంట చేయడం ద్వార కళ్లు మండుతున్న యియని సిలిండర్లను అందించాలని వంట మాస్టర్ తమ దృష్టికి తెచ్చారని శివాజీ తెలిపారు, ఒకే కరితో తినడానికి ఇబ్బందిగా ఉందని ఏమైనా రెండు రకాల కూరగాయలు చేస్తే బాగుంటుందని విద్యార్థులు శివాజీ దృష్టికి తీసుకువెళ్లారని ఆయన తెలిపారు. విద్యార్థుల తాగునీటి సమస్యలు పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు అరుణ దృష్టికి తీసుకువెళ్లగా విద్యార్థులకు త్రాగునీరు అందించేందుకు ఎంపి నిధుల ద్వారా నిధులను సమకూరుస్తానని ఆమె హామీ ఇచ్చినట్లు శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండుగౌడ్, శివగౌడ్. శ్రీ కాంత్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న మల్తూంకర్ శివాజీ



## మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు, డీఆర్ఓ సంగీత అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డా. కే. రామారావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల ఆరోగ్యం, ప్రతిభాభివ్యక్తికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో మార్చి 4న మహిళా ఉద్యోగుల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహణ, ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక అనుమతి, మార్చి 7న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌ని డీఆర్ఓ ద్వారా వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి శ్రీ, రేవతి, అలివేలు, మహేశ్వరి, సైదమ్మ, బాలేశ్వరి, డా. నరేందర్, మసూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ధారూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన చాకలి నర్సింలు ఆదివారం సాయంత్రం అకాల మరణం చెందడంతో నాగారం గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మీ శ్రీనివాస్ వారి కుటుంబాన్ని సోమ వారం పరామర్శించారు. నర్సింలు నివాసానికి వెళ్ళి సర్పంచ్, ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా అంత్య క్రియల ఖర్చుల నిమిత్తం హ నుమంత్ రెడ్డితో కలిసి రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని సర్పంచ్ భరోసా ఇచ్చారు.

## కలెక్టర్ కార్యాలయానికి తరలిన జర్నలిస్టులు

**తలకొండపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి ఆమనగల్ బ్లాక్ స్థాయి నుంచి జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ ఆధ్వర్యంలో ఆమనగల్ బ్లాక్ స్థాయిలోని జర్నలిస్టులు జిల్లా కేంద్ర కార్యాలయానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇచ్చే విషయంలో ప్రభుత్వం అనేక నిబంధనలను పెట్టి కార్డులను తొలగించడానికి కుట్ర పన్నుతుందని, ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం నాడు జిల్లా కార్యాలయంలో నిర్వహించే ధర్నా కు తలకొండపల్లి, అమంగల్, మాడుగుల, కర్తాల్ మండలాల నుంచి జర్నలిస్టులు తరలి వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టిడబ్ల్యూజే ఎఫ్) బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్, బ్లాక్ కమిటీ కోశాధికారి యాదగిరి, ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి, జిల్లా కమిటీ నాయకులు యూనుస్, నరసింహ పాల్గొన్నారు.

# ఎవరేమనుకున్నా పార్టీలకు అతీతంగానే ఉంటా

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడమే నా ఉద్దేశమని, కొందరు తన లక్ష్యం తెలియక పిచ్చి మాటలు మాట్లాడుతుంటారని అలాంటి వారిని పట్టించు కోబోనని ఎవరితో ఎప్పుడూ ఇలా ఉండాలో తనకు తెలుసని ఈ నేపధ్యంలో 9వ వార్డు బిజెపి కౌన్సిలర్ ప్యాట అశోక్ కు అండగా నిలిచి దాదాపు ఏడుకోట్ల రూపాయల అభివృద్ధి పనులను వార్డులో చేపడతామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి 9వ వార్డు కౌన్సిలర్ ప్యాట అశోక్ ప్రత్యేకంగా కలుసుకున్నారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ అగనూరు బసవేశ్వర్, అదేవిధంగా మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులను శాలువాలతో సన్మానించారు. కౌన్సిలర్ అశోక్ వెంట బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడారు. బిజెపి కౌన్సిలర్ రాజకీయాల్లో కచ్చితంగా వచ్చి వార్డు అభివృద్ధి కోసం తనను కలిశారని తాను కూడా స్పందించానని 9వ వార్డులో సుమారు 7 కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ పనులను జాగ్రత్తగా చేసుకోవాలని అశోక్‌కు సూచించినట్లు ఎమ్మెల్యే మీడియాకు తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని ఆ తర్వాత కలిసి అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని అన్నారు.

తన నియోజకవర్గంలో మీడియాకు స్వేచ్ఛ కల్పించానని కొందరు తమ ఇష్టాను సారంగా వార్తలు రాసుకుంటున్నారని అది వారి విచక్షణకే వదిలేశానని ఎమ్మెల్యే అన్నారు. కొందరు మున్సిపాలిటీలో చెత్తగా ఓడిపోతుందని రాశారని మరికొందరు ప్రోటోకాల్ పేరిట తప్పుడు రాతలు రాస్తున్నారని అయి నా వీటిని పట్టించుకోబోనని సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు తెలుస్తాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తను మీడియాను గౌరవిస్తానని కానీ తప్పులు రాస్తే ప్రజలు, కార్యకర్తలు క్షమించాలని ఎమ్మెల్యే సున్నితంగా హెచ్చరించారు. ఎవరేమనుకున్నా తను అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగానే ఉంటానని ఇతర పార్టీ నాయకులు నిరంతరంగా వచ్చి అభివృద్ధి విషయంలో తనతో చర్చించవచ్చు అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



ఎమ్మెల్యేను కలిసిన బిజెపి కౌన్సిలర్ అశోక్

## వాహన డ్రైవర్లకు కంటి చూపు ప్రధానం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలంటే ముందుగా మెరుగైన కంటి చూపు చాలా ముఖ్యమని, అందుకోసం ప్రతి ఒక్క డ్రైవర్లు చెకప్ లు చేయించుకోవాలని సూచించారు ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివమ్ ఉపాధ్యాయ ఐపీఎస్... రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్, అభయ్ సారధి కార్యక్రమాన్ని షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్, లా అండ్ ఆర్డర్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివమ్ ఉపాధ్యాయ ఐపీఎస్., మహేశ్వరం ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్, షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ ఐపిఎస్, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్, పట్టణ సీఐ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఇందులో భాగంగా ముందుగా 142 మంది డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివమ్ ఉపాధ్యాయ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత అనేది ఒక క్లిష్టమైన సమస్య. ఇది రోజు వారి జీవితాలను ప్రభావితం చేస్తుందని, దీనిని పరిష్కరించడానికి అవగాహనను వ్యాప్తి చేయడానికి మరియు సురక్షితమైన పద్ధతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం జాతీయ రహదారి భద్రత కార్యక్రమాలతో పాటు ప్రతి ఒక్కరు సురక్షి తంగా వాహనాలు నడిపి క్షేమంగా గమ్యానికి చేరేలా ప్రతి ఒక్క పోలీసులు అటు వాహనదారులకు ఇటు డ్రైవర్లకు, ప్రజలకు అవగాహనా చేస్తూ కృషి చేస్తున్నారని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ అతిపెద్ద నేరం.. డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది చాలా అతిపెద్ద నేరమని, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల మీతో పాటు అటు ప్రయాణికులకు ఇటు కుటుంబాలకు తీరని అన్యాయం చేసినట్లు అవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు వాహనదారులు డ్రైవర్ మద్యం పూర్తిగా మానేసి సురక్షితంగా వాహనాలు నడిపి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. నేడు మద్యం అనేది ఒక మహమ్మారిలా ప్రతి ఒక్కరిని ఆవహించి ఉందని తద్వారా మత్తులో ఎలా నడిపిస్తామో ఏం చేస్తున్నామో తెలుసుకోకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు, మరణాలు, సంఘటనలు, దుర్ఘటన జరుగుతున్నాయని గుర్తు చేశారు. రహదారి భద్రత నిబంధనలను వారికి వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, సిగ్నల్ జంపింగ్, అతివేగంతో వాహనాలు నడపరాదని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని అన్నారు.




ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## కలెక్టరేట్ ఎదుట టిడబ్ల్యూజెఎఫ్ ధర్నా

**రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త :** వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి కోతలు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు భారీ ధర్నా నిర్వహించారు. జిల్లా నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరై అక్రిడిటేషన్ విధానంలో జరుగుతున్న అన్యాయంపై గళమెత్తారు. హామీలకు విరుద్ధంగా కోతలు ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, రెట్టింపు అక్రిడిటేషన్ కార్డులు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, డీపీఆర్వో బాలేశ్వరి లకు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు.

**డిఆర్ఓ సంగీతకు వినతి పత్రం**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** పాత విధానం ప్రకారమే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి డిఆర్ఓ సంగీతకు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పంచాయతీలకు జర్నలిస్టులను బలి చేయొద్దు.. అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియను నిరంతరం చేపట్టాలి.. గుర్తింపు లేని జర్నలిజం ఎందుకు..? ఎవరిని ఇబ్బంది పెట్టేందుకు ఈ నిర్ణయం.. అంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజా పాషా (కేపి) ప్రశ్నించారు. అక్రిడియేషన్ కార్డులలో కోత విధించడంపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు శేరీబాయి గణేష్, సైదులు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు, కౌన్సిల్ సభ్యులు, సురేష్ ఎండి ఖాజా పాషా, జిల్లా నాయకులు సుదర్శన్, ఎలికట్ట శ్రీశైలం తదితరులు హాజరయ్యారు.

జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం కారణంగా 20 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేస్తున్న పాత్రికేయులు కూడా గందరగోళంలో పడ్డారన్నారు.




## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**కుల్కచర్ల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సాహకరించాలని సర్పంచ్ శంకుంతల కేశవులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామ పంచాయతీలో స్థానికులతో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామానికి సంబంధించిన పలు సమ స్యలు, అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందంర్భంగా సర్పంచ్ శంకుంతల కేశవులు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్దే లక్ష్యంగా ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గ్రామ సభలో ప్రస్తావించిన ప్రతి అంశాన్ని పరిశీలించి, దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రామదేవి, గ్రామ వార్డు సభ్యులు లక్ష్మి, రాధిక తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలో పాల్గొన్న సర్పంచ్



## మురుగు నీటి బావి పూడ్చివేత

**నందిగామ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** నందిగామ గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రయన్ గూడ గ్రామంలో సోమవారం సర్పంచ్ కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో మురుగు నీటి బావిని పూడ్చి వేశారు. గతంలో ఈ బావిలోకి మురుగు నీరు చేరి ఈగలకు, దోమలకు నివాసమైంది. అంతే కాకుండా పారిశుధ్యం లోపించి కంపు కొడుతూ కలరా, మలేరియా, టైఫ్యాడ్, డెంగు తదితర రోగాలకు నిలయమైంది. గ్రామస్తుల కోరిక మేరకు సర్పంచ్ కొమ్ము కృష్ణ బావిని పూడ్చి గ్రామస్తులకు పరిశుభ్రతను కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సి నర్సింలు, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు చెరసాని సుమలత నర్సింలు, అగ్గి ప్రసాద్, శివగళ్ల ప్రవీణ్, నర్సింలు, నరేందర్ రెడ్డి, రామచంద్రి, అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

**కడ్తాల్, ఫిబ్రవరి 23, ప్రభతవార్త :** కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి వారి రథోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య గ్రామ సర్పంచ్ పాలకుర్ల మహేందర్ గౌడ్, ప్రజలు నాయకులు అధ్వర్యంలో అంగరంగం వైభవంగా సాగింది. స్వామి రథోత్సవం వేడుకల్లో చరికొండ గ్రామ ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చక్రవర్తి శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు, కృష్ణమాచార్యులు, గోపాలచార్యులు, తిరుమలాచార్యులు, కిరణ్ చార్యులు, రంగరాజన్ చార్యులు, సర్పంచ్ పాలకుర్ల మహేందర్ గౌడ్, ఉపసర్పంచ్ బల్వంత్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు పాలకుర్ల లక్ష్మమ్మ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ భారతమ్మ నరసింహ గౌడ్, కందికంటి బాలకృష్ణ గౌడ్, భీష్మచారి, లక్ష్మయ్య , గ్రామపంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**కొత్తూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కొత్తూరు సోమవారం కొత్తూరు మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు భవాని నగర్ కాలనీలో గత కొంతకాలంగా విద్యుత్ వైర్ల సమస్య లో వోల్టేజ్ సమస్యలు తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్కువ వోల్టేజ్ కారణంగా గృహోపకరణాలు దెబ్బతినడం, రాత్రి సమయంలో చీకటి సమస్యలు తలెత్తడం వంటి సమస్యలు నెలకొన్నాయి. ఈ విషయాన్ని గమనించిన వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ వెంటనే స్పందించి, స్థానిక ఎమ్మెల్యే ఆదేశాను సారం విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు చేపట్టారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను, వైర్లను మార్చించడం, లో వోల్టేజ్ సమస్యను నివారించే విధంగా సాంకేతిక మార్పులు చేయించడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా సక్రమంగా కొనసాగేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించడం నా బాధ్యత. ఆరో వార్డు ప్రజలు విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలిసిన వెంటనే చర్యలు ప్రారంభించాం. ఎమ్మెల్యే గారి మార్గదర్శకత్వంలో విద్యుత్ శాఖ సహకారంతో శాశ్వత పరిష్కారం సాధించాం. ఇకపై ఇటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుంది. ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం అని తెలిపారు. కాలనీవాసులు సమస్య పరిష్కారానికి కృషి చేసిన కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలుపుతూ, త్వరితగతిన స్పందించి శాశ్వత పరిష్కారం కల్పించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏఈ రమేష్ గౌడ్, లైన్మెన్ కోస్గి రాజు, విద్యుత్ శాఖ సిబ్బంది కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ వైర్ల మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్

## కొడంగల్‌లో ముదిరాజ్ సంఘం నేతల నిరసన

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీజేపీ, బీఆర్ఎస్ అనైతిక పొత్తుతో ముదిరాజ్ ఆడ బిడ్డ నీలం మధు సతీమణి నీలం కవితకు మున్సిపల్ చైర్ పర్సన్ పదవీ దక్కకుండా అన్యాయం చేశారని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడు హనుమంతు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బాల్‌రాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య అన్నారు. సోమవారం కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు వ్యతిరేకంగా నినాదాలతో నిరసన తెలిపారు. ఇస్నాపూర్‌లో ఒక్క బీజేపీ కౌన్సిలర్ గెలవకపోయినా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి ఒకే కారులో వచ్చిన ఎంపీ రఘునందన్‌రావు ఎక్స్ అఫిషియో ఓటుతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని ఆరోపించారు. బీసీ బిడ్డల్లారా ఇలాంటి రాజకీయ ద్రోహులను రాజకీయ సమాధి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఎంపీ రఘునందన్‌రావుకు ముదిరాజ్‌ల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో నిరసన తెలుపుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

## ఎంపి నిధులతో సిసి రోడ్ల నిర్మాణం

**కందుకూరు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామ పంచాయతీ పరిధిలో సిసి రోడ్ల నిర్మాణానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు బిజెపి జిల్లా నాయకులు కొంతం జంగారెడ్డి తెలియజేశారు సోమవారం స్థానిక సర్పంచ్ మల్లేపల్లి బాలరాజ్ ఉప సర్పంచ్ చెంచు అంజమ్మ లతో కలిసి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు . ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు అందులో భాగంగా దెబ్బలు కూడా గ్రామానికి ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు రాష్ట్ర నాయకులు ఎల్మెట్ దేవేందర్ రెడ్డి చొరవతో ఈ నిధులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగాలని ప్రజా సమస్యల పరిష్కారంలో కలిసి పని చేయాలని జంగారెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెరుమల శేఖర్ సామల దయాకర్ రెడ్డి కందడి నరేష్ మోటే జంగయ్య దేరంగుల శ్రీరాములు జి శారద తో పాటు స్థానిక నాయకులు మల్లారెడ్డి బండ నరసింహ అనిల్ అప్పనపల్లి సునీల్ తదితరులు పాల్గొన్నారు.





ఎన్కెపల్లి గ్రామంలో బోరుబావికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ దయాకర్ తదితరులు

## మంచినీటి కొరత రాకుండా చర్యలు

**పూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** గ్రామంలో మంచినీటి సరఫరాకు ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నట్లు సర్పంచ్ టి.దయాకర్ పేర్కొన్నారు. సోమవారం పూడూరు మండలం పరిధిలోని ఎన్కె పల్లి గ్రామంలోని వివిధ కాలనీల్లో గ్రామపంచాయతీ నిధు లతో నూతనంగా రెండు బోరుబావులను తవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని గ్రామంలో మంచినీటి కొరత లేకుండా తగు జాగ్ర త్తల నిమిత్తం కొత్తగా వేయించిన బోరుబావుల్లో సుమారు నాల్గు ఈంచుల నీరు రావడం గ్రామస్తుల అదృష్టంగా భావించాలని వివరించారు. దీంతో గ్రామంలో మంచినీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. మరుగునీటి కాలువల పరిశుభ్రత తోపాటు పాడైన అంతర్గత సిసి రోడ్ల మరమత్తులపై దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ్, పంచాయతీ సభ్యులు నరేష్, ప్రసాద్, కైసర్, నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్య అధికారి

## సిపిఆర్‌పై అవగాహన పెంచుకోండి

**కుల్కచర్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మండల వైద్య అధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహక కల్పించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించడం వల్ల ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలితే వెంకటనే సీపీఆర్ చేసి ఆసపత్రికి తరలించాలని సూచించారు. సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో 108 ఈఎంటి వినోద్ కుమార్, ఆర్‌బిఎస్‌కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ రంగమ్మ

## డ్వాక్రా భవనాన్ని సద్వినియోగం చేసుకోండి

**తలకొండపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రదన గ్రామం లోని కామునికంత దగ్గర డ్వాక్రా మహిళా భవనానికి గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ(సుధాకర్) భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సమాఖ్య సభ్యులు భవనాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొల్లు రంగమ్మ, సుధాకర్, ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు బేగరి అలివేలు, ముసిలి పార్వతమ్మ వెంకటేష్, ఈటమోని అజయ్, గాజుల భారతమ్మ సత్తయ్య, రామస్వామి, సిసి రాములు, మాజీ సర్పంచ్ బక్కి కుమార్, బేగరి రాములు, మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, కటికల శేఖర్, కటికల మల్లేష్, శ్యాంసుందర్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు శంకర్ బాయి, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు శ్రీలత, అనిత, నల్లబోలు కర్ణాకర్ రెడ్డి, కుమ్మరి భాస్కర్, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హరీష్‌రావుకు బ్రహ్మోత్సవాల ఆహ్వానం

**తలకొండపల్లి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకలలో నిర్వహించే వెంకటేశ్వర బ్రహ్మో త్సవాలకు రావాలని కోరుతూ స్థానిక ప్రముఖులు సోమవారం మాజీ మంత్రి హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు అంద జేశారు. ఈ కార్యక్రమములో కానుగుల అనిత మల్లేష్, మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, మండల బిసి అధ్యక్షులు గుజ్జరీ రాఘవేందర్ పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

తలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు సర్పంచ్ కటిక శేఖర్ యాదవ్ అధ్యక్షతన మొదటి రోజు గ్రామసభ తలకొండపల్లిలో జరగడం జరిగింది. సభాదక్ష సర్పంచి పాలకమండలి సభ్యులు గ్రామ సెక్రెటరీ గ్రామ అధికారులు గ్రామ పెద్దలు యువకులు మేధావులు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది గ్రామ తదితరుల అంశాలపై చర్చ జరగడం జరిగింది గ్రామ తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ ఆధ్వర్యంలో జరగడం జరిగింది. అనంతరం నర్సరీనీ సందర్శించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతి ఉప సర్పంచ్ అనిల్ గారు రవి గౌడ్ తుమ్మ నరసింహ పెరుమళ్ళ రాములు నరసింహ వెంకటాచారి మల్లేష్ విటల్ ఆంజనేయులు నీలకంఠ పండు లింగం యాదవ్ రాములు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



వాడని వాహనాలను తరలిస్తున్న అధికారులు

## రోడ్ల పక్కన వినియోగంలోని వాహనాల తొలగింపు

**-5 బైక్‌లు, రెండు కార్లు స్వాధీనం**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** వినియోగంలో లేని వాహనాలను రోడ్ల పక్కన వదిలివేయకూడదని ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అబాండన్డ్ వాహనాలను తొలగించారు. జాతీయరహదారితో పాటు ఇతర రోడ్ల వెంట పలు చోట్ల వదిలివేసిన, వినియోగంలోని ఐదు మోటార్‌సైకిళ్లు, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ డీసీ వాణిరెడ్డి, ఏఎంసి, సిబ్బంది, పోలీసులు వాడని వాహనాలను సీజ్ చేసి ట్రాక్టర్‌లో ఆఫీసుకు తరలించారు. వినియోగంలోని వాహనాలతో ట్రాఫిక్‌కు అంతరాయం కల్గుతుందని, పారిశుద్య సమస్యలు ఏర్పడటం, ప్రజలకు అసౌకర్యం ఏర్పడుతుందని డిసి పేర్కొన్నారు. ప్రజలు రహదారులపై పనికిరాని వాహనాలను విడిచి పెట్టవద్దని ఇలాంటి వాహనాలను రోడ్ల పక్కన వదిలివేసిన యాజమానులు తొలగించాలని లేకుంటే జరినామాలు విధిస్తామని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు తమ వాహనాలను రహదారులపై నిర్లక్ష్యంగా వదిలివేసిన, వినియోగంలోని వాహనాలను తొలగించిపట్టన శుభ్రత, ట్రాఫిక్ సౌకర్యానికి సహకరించాలని ఆమె సూచించారు.

## వెంకటాపూర్‌లో నకిలీ డాక్టర్‌పై కేసు నమోదు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్‌లో నకిలీ డాక్టర్ పట్టుబడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపిన కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ముత్వెల్లిగూడకు చెందిన బోయిని శ్రీను ( 28 ) వెంకటాపూర్‌లోని బస్టాప్ సమీపంలో హార్థిక్ మెడికల్ జనరల్ స్టోర్ పేరిట ఎలాంటి అర్హత, అనుమతులు లేకుండా రోగులకు వైద్యసేవలు అందిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతూ వైద్యం చేస్తున్నాడు. ఆర్‌ఎంగా వైద్యసేవలు అందిస్తున్న శ్రీను డాక్టర్‌గా చెలామణి అవుతూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మెడికల్ స్టోర్‌పై దాడిచేసి క్లినిక్‌లో గల సిరంజీలు, మాత్రలు, ఇంజెక్షన్లు తదితర సామాగ్రిని స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

**లాల్‌బహుదూర్ స్మారక యువజన సంఘం కార్యవర్గం**

## అధ్యక్షులుగా మరోసారి బ్రహ్మం ఎంపిక

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని లాల్‌బహుదూర్ స్మారక యువజన సంఘం నూతన కార్య వర్గాన్ని ఎంపిక చేశారు. సంఘం కార్యాలయంలో సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం స్థాపించి 73 సంవత్సరాలు పూర్తయిన సంద ర్భంగా వార్షిక సమావేశం సంఘ పోషకులు సింగిరెడ్డి రాం రెడ్డి, బండారి దాసుగౌడ్‌ల సమక్షంలో అధ్యక్షులు సి .బ్రహ్మం అధ్యక్షతన సమావేశం జరిగింది. సంఘం ముఖ్య పోషకులుగా తిరిగి సింగిరెడ్డి రాంరెడ్డి, బండారి దాస్‌గౌడ్, గౌరవ చైర్మన్‌గా బండారి శ్రీనివాస్‌గౌడ్, అధ్య క్షులుగా చేపూరి బ్రహ్మం, కార్యనిర్వహక అధ్యక్షులుగా దీ కొండ రఘు, ఉపాధ్యక్షులుగా కోవ యాదగిరి, కె.శంకర్, బి.హనుమంతు, లను ఎన్నుకున్నామని అధ్యక్షులుబ్రహ్మం తెలియ జేశారు.

**అధిక శబ్ధ కాలుష్యానికి పాల్పడిన**

## నలుగురిపై కేసు నమోదు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ డబుల్ బెడ్రూం ఇండ్లలో సౌండ్ బాక్సులు పెట్టి అధిక శబ్దకాలుష్యం వెలువరిస్తూ స్థానికులకు ఇబ్బంది కల్గిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాపూర్ డబుల్ బెడ్రూం ఓ ఇంటిలో సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసి అధికంగా శబ్దం చేస్తూ డ్యాన్స్ చేస్తూన్నారని స్థానికులు ఈ నెల 22 వ తేది రాత్రి 100 నెంబర్‌కు డయల్‌చేసి ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల నుండి స్థానిక పోలీసులకు సమా చారం రాగా సంఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు అది కంగా శబ్దంచేస్తూ డ్యాన్స్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపు లోకి తీసుకుని డిజే మిక్సర్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అధిక శబ్దానికి కారకులైన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా శబ్ద కాలుష్యానికి పాల్పడిన ఎ1. నాగరాజు ( 27 ), ఎ2. అల్లాడి శివ ( 26 ), ఎ3. పిట్టల దీనకర్ ( 26 ), ఎ4. మేడబోయిన నరేశ్ ( 26 )లపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

## ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పటికీ ఇప్పటివరకు 35 కిలోల రేషన్ బియ్యం అందకపోవడం, నివాసం లేక ఇబ్బందులు పడాల్సి వస్తోం దని కన్నీళ్లతో వివరించారు. అధికారులను ఎన్నిసార్లు కలి సినా సమస్యకు పరిష్కారం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశా రు. తక్షణమే స్పందించి తనకు రేషన్ బియ్యం అందిం చడంతో పాటు ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేయాలని కలెక్టరేట్ మెట్లపై నిలబడి జహంగీర్ వేడుకున్నారు. ఆయన పరిస్థితి చూసి అక్కడున్నవారిలో పలువురు సానుభూతి వ్యక్తం చేశారు.

## వదల బొమ్మాళి.. నిన్ను వదల

( మొదటి పేజీ తరువాయి)

వ్యవహరించడం వేధింపులకు దిగడం సిబ్బంది కొంతమంది తమకు జరిగిన వేధింపుల విషయం గోప్యంగా అధికారుల ముందుకు తీసుకువచ్చారు. అయినప్పటికీ బాధితులను బదిలీ చేసి బయటికి పంపించారు. డాక్టర్ మాత్రం సీటు వదిలి కదలను అంటున్నాడు. ఈ విషయమై డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మ్‌ని మీడియా వివరణ కోరగా కనుక్కొని తర్వాత వివరణ చెబుతానని చెప్పారు. ఇప్పటివరకు మీడియాకు ఆమె వివరణ ఇవ్వకపోవడం గమనర్హం. ఎందుకు ఈ డాక్టర్ కు ఇంత వెసులుబాటు స్వేచ్ఛ కల్పించారో ఉన్నతాధికారులకే తెలియాలి అని వైద్య ఆరోగ్యశాఖలో విమర్శలు గుప్పు మంటున్నాయి.

# రాష్ట్ర స్థాయి క్రీడల్లో వికారాబాద్ పోలీసుల ప్రతిభ



పోలీసు క్రీడాకారులను అభినందిస్తున్న జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా

**వికారాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఇటీవల సైబరాబాద్ వేదికగా నిర్వహించిన '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ 'స్పోర్ట్స్ మీట్-2026' లో చార్మినార్ జోన్ తరపున పాల్గొని, అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన జిల్లా పోలీస్ అధికారుల ు. సిబ్బందిని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అభినందించారు. ఈ క్రీడా పోటీల్లో వికారాబాద్ జిల్లా పోలీసు క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని 15 పతకాల ు సాధించారు. (1 గోల్డ్, 7 సిల్వర్, 7 బ్రాంజ్) సాధించి జిల్లా ప్రతిష్ట ను రాష్ట్ర స్థాయిలో చాటారు.

ముఖ్యంగా, అథ్లెటిక్స్ విభాగంలో కె.స్వాతి హైజంప్‌లో బంగారు పతకం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. వెండి పతకాలు సాధించిన వారిలో బాడ్మింటన్ డబుల్స్‌లో సిపిపి నవీన్ కుమార్, వెయిట్ లిఫ్టింగ్ (60 కిలోలు)లో కె.స్వాతి, ఆర్మ్ రెస్లింగ్ (100 కిలోలు)లో బి.నర్సింహులు, ఆర్మ్ రెస్లింగ్ (85 కిలో)లో మహేందర్, ఆర్మ్ రెస్లింగ్ (60 కిలో), టేక్వాండో (60కిలో) విభాగాల్లో శ్రీనివాస్, బాక్సింగ్ (65కిలో)లో రెహమతుల్లాలు పతకాలు సాధించారు. కాంస్య పతక విజేతలలో ఆర్మ్ రెస్లింగ్ (65 కిలో)లో బి.కావ్య, ఆర్మ్ రెస్లింగ్ (55కిలో)లో స్వాతి, వాటర్ స్పోర్ట్స్ (కనోయింగ్ 200 మీటర్లు)లో మ న్సూర్, స్విమ్మింగ్ (100 మీటర్లు)లో రవీందర్, హ్యామర్ త్రోలో జై ఆనంద్, బాక్సింగ్ (70కిలో)లో ప్రకాష్, మహిళల ఖో-ఖో జట్టు (3వ స్థానం) నిలిచారు.

ఈ సందర్భంగా విజేతల ను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణలో బిజీగా ఉంటూ, విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ, క్రీడల పట్ల మక్కువతో సమయం కేటాయించి పతకాలు సాధించడం గర్వకారణం అన్నారు. ఒక పోలీస్ అధికారికి వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం చాలా ముఖ్యమని, క్రీడలు ఈ రెండింటిని పెంపొందించడమే కాకుండా మనలో టీమ్ వర్క్, క్రమశిక్షణ ను నింపుతాయని అన్నారు. గెలుపోటముల కంటే క్రీడల్లో పాల్గొనడం, మన ప్రతిభ ను నిరూపించుకోవడం ముఖ్యమని, ఈ గెలుపు కేవలం మీకు మాత్రమే కాదు, చార్మినార్ జోన్, వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ మొత్తానికి గర్వకారణం అని అన్నారు. సాధించిన ఈ పతకాలు తోటి సిబ్బందికి పెద్ద స్ఫూర్తినిస్తాయని. భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా మన జిల్లా పేరు మారుమోగేలా పోలీసు క్రీడాకారులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆర్.ఐ దేవిడ్ విజయ్ కుమార్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం

**మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి**

**షాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నట్లు మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. దివంగత నేత పట్నం రాజేందర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకుని సోమవారం పీఆర్ఆర్ మినీ స్టేడియంలో నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్రీడలు శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. మారుమూల గ్రామాల్లోని యువతక్రీడల్లో రాణిం చేందుకు 36 సంవత్సరాలుగా తన తండ్రి రాజేందర్‌రెడ్డి స్మారకార్థం ఆయనవర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం క్రీడలు ఏర్పాటు చేసి బహుమతులు అందజేస్తామన్నారు. గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. క్రీడాకారులకు మావంతు సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఆర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జడల రాజేందర్ గౌడ్, ప్రధానకార్యదర్శి మహేష్ యాదవ్, సర్పంచులు కుమార్, ఒగ్గు రాజు, మాజీ సర్పంచులు వెంకట్యాదవ్, కృష్ణగౌడ్, రాములు, దర్శన్, క్రీడల ఆర్గనైజర్లు రమేష్యాదవ్, రవీందర్ గౌడ్, నాయకులు వెంకటయ్య, రాంచందర్, మాజిద్, ముఖ్రమ్ ఖాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.



పోటో 01 షాబాద్లో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి

## స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం...

# ఘటనపై పోలీసుల విచారణ షురూ..



హకీంపేట్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో విద్యార్థి ఆత్మహత్యా యత్నం ఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న జవహర్‌నగర్ ఎసిపి చక్రపాణి, పాల్గొన్న శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** హకీంపేట్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ 7వతరగతి చదువుతున్న ఓ విద్యార్థి (12) ఆత్మహత్యాయత్నంకు పాల్పడి హస్పిటల్‌లో చికిత్స పొందుతున్నందున ఈ ఘటనపై జవహర్‌నగర్ ఎసిపి చక్రపాణి సందర్శించి విచారణ చేపట్టారు. ఈ ఘటనపై ఎసిపి చక్రపాణితో పాటు శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్,సిబ్బందితో స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించి విచారణ చేపట్టారు. అయితే విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. సోమవారం ఈ సంఘటనపై వారు ఆ స్కూల్‌ను సందర్శించి తోటి విద్యార్థులను, సిబ్బందిని అడిగి విచారించారు. ఈ ఘటన జరగటానికి కారణాలపై ఆయన ఆరా తీశారు. శామీర్‌పేట మండలంలోని హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి (12) ఆదివారం ఆ స్కూల్‌లోనే ఉరివేసుకుని ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన సంగతి తెలిసిందే. దీన్ని గమనించిన సిబ్బంది వెంటనే స్పందించి కాపాడటం ఆ వెంటనే చికిత్స నిమిత్తం కొంపల్లిలోని వెల్‌నెస్ హాస్పిటల్‌కు తరలించి చికిత్సలు అందిస్తున్న సంగతి విధితమే. ఈ సమాచారం అందుకున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి హాస్పిటల్‌ను సందర్శించి ఆ విద్యార్థిని పరామర్శించి వెంటనే మెరుగైన ఆరోగ్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించిన విషయం తెలిసిందే. వెంటనే ఈ ఘటనపై విచారణకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించటం జరిగింది. దీంతో సోమవారం మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జవహర్‌నగర్ ఎసిపి చక్రపాణి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులను, సిబ్బందిని అడిగి తెలుసుకుని సమాచారం సేకరించారు. విద్యార్థి ఆత్మహత్యా యత్నంకు పాల్పడాల్సిన కారణాలు ఏమిటన్న విషయంపై విద్యార్థుల నుంచి సిబ్బంది నుంచి సమాచారం సేకరించారు. తోటి విద్యార్థులతో పాటు స్పోర్ట్స్ స్కూల్ నిర్వాహకులతోనూ, సిబ్బందితోనూ విచారణ చేపట్టినట్లు అన్ని కోణాల్లో విచారణ దర్యాప్తు కొనసాగుతుందని ఎసిపి చక్రపాణి తెలిపారు. శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**..పాఠశాల వార్డెన్ నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన అంటూ బంధువుల విమర్శలు**

**..సమగ్ర విచారణ జరపాలంటూ డిమాండ్**

..తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో వార్డెన్ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థి ఆత్మహత్యా యత్నంకు పాల్పడ్డారని ఆ విద్యార్థి బంధువులు ఆరోపించారు. విద్యార్థి ఆత్మహత్యా యత్నం ఘటనపై బాధిత కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి మేనమామ రాంబాబు మీడియాతో మాట్లాడుతూ పాఠశాల వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవరించారని, ఈ ఘటనపై తల్లిదండ్రులకు సకాలంలో సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు. అయితే అత్యవసర సమయంలో అంబులెన్స్ ఏర్పాటు చేయకుండా ప్రాణాపాయంలో ఉన్న విద్యార్థిని ఆటోలో ఆసుపత్రికి తరలించారని ఆయన విమ ర్శించారు. ఈ విషయంపై సంబంధిత బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**టిఎస్ యుటిఎఫ్**

**దుద్యాల్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని బొంరాస్‌పేట్ మండల యుటిఎఫ్ అధ్యక్షుడు గౌరారం గోపాల్, ప్రధాన కార్యదర్శి అలీముద్దీన్ లు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల పై నగదు రహిత వైద్యం అందించాలని పిఆర్సి నివేదిక ు వెంటనే తెప్పించుకొని ఫిట్మెంట్ 2023 జూలై 1 నుండి అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టోలు ఇచ్చిన హామీల ు అమలు చేయాలని 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని పెండింగ్ బిల్లులు డి ఏ వాయిదాల ు విడుదల చేయాలన్నారు. సర్వీస్ రూల్స్ విడుదల చేయాలని, పిఆర్సిని అమలు చేయాలని అన్నారు. అనంతరం బొం రాస్పేట్ ఎంఆర్సి ఆవరణలో యుటిఎఫ్ వారి తరఫున అధ్యాపక డైరీ, దినచర్య డైరీల ు మండల విద్యాధికారి హరిలాల్ ఉపాధ్యాయులకు అందించారు. యుటిఎఫ్ వారు అందించిన దినచర్య పుస్తకాలలో అధ్యాపక దర్శినీలలో ఉపాధ్యాయుల, పాఠశాలల సమాచారంతోపాటు వివిధ జీవుల పూర్తి సమాచారం ఉందని అది అందరికీ ఉపయోగపడుతుందని సందేహాల ు నివృత్తి చేయడంలో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.



ఉపాధ్యాయులతో టిఎస్ యూటిఎఫ్ నాయకులు

## నేల రాతలేనా!

(మొదటి పేజీ తరువాయి)

కస్తూర్బా (బొంరాస్‌పేట, కొడంగల్, దౌల్తాబాద్), మహాత్మాజ్యోతిభా గురుకుల (కొడంగల్, బురాన్‌పూర్ బాలికల, దౌల్తాబాద్) కళాశాలలకు చెందిన విద్యార్థు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కానీ గదుల కొరతతో ఇక్కట్లు తలెత్తే అవకాశం ఉందని కళాశాల సిబ్బంది అంటున్నారు. ప్రధానంగా కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సారి రెండు పరీక్ష కేంద్రాలను కేటాయించారు. గతంలో ఒకే పరీక్ష కేంద్రం ఉండేది. విద్యార్థులు పరీక్ష రాసుకునేందుకు ప్రస్తుతం 13 గదులు అనుకూలంగా ఉన్నాయి. కాగా రెండు పరీక్షా కేంద్రాలకు సంభదించి మొత్తం 937 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఒక్కో గదికి 50 మంది చొప్పున 13 గదులకు గాను 650 మంది విద్యార్థులు మాత్రమే పరీక్ష రాసేందుకు అనుకూలంగా ఉంది. మిగిలిన 287 మంది ఎక్కువ అవుతున్నారు. అంతేగాక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నర్సింగ్ కళాశాలకు 3 గదులు కేటాయించారు. నర్సింగ్ విద్యార్థుల గదులు ఉపయోగించుకొన్న 16 గదులు అవుతాయి. 937 మంది పరీక్ష రాయాలంటే 18 గదులు అవసరం ఉంది. పరీక్ష కేంద్రంలో 650 మంది వరకు మాత్రమే బెంచిలు అందుబాటులో ఉన్నాయి. మిగితా వారికి ఇతర ప్రాంతాల నుంచి తెచ్చుకోవాలి లేదా నేలపై కుర్చోవాలి. అంతేగాక తాగునీరు బయట నుంచి తెచ్చుకోవాల్సి ఉంది. ఈ విషయమై సీఎస్ పండరి దృష్టికి తీసుకువెళ్ళగా విద్యార్దులకు ఇబ్బందులు కాకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## స్కాలర్‌షిప్ విద్యార్థులు బ్యాంకు ఖాతా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలల ప్రిన్సిపల్స్ విద్యార్థుల ఉపకార వేతనాల మంజూరు కొరకు (ఎంటిఎఫ్) ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, 2025-2026 విద్యా సంవత్సరంకు ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన బిసి, ఇబిసి విద్యార్థుల ధరఖాస్తు చేసిన ఫారాలకు సంబంధిత ధృవీకరణ పత్రాలు జతపరిచి మేడ్చల్ జిల్లా బిసి అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి టి.ఝాన్సీరాణి సూచించారు. అదే విధంగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పద్దతి కింద నమోదు చేసుకున్న విద్యార్థులు బ్యాంకు ఖాతాలను ఆధార్‌నెంబర్‌తో సీడింగ్స్ చేయాలని, సంబంధిత బ్యాంకర్ల ఎన్‌పిసిఐ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.ఎన్‌పిసిఐ.ఓఆర్‌జీ.ఇన్ ద్వారా చేయాలని జాయింట్ డైరక్టర్ ఆదేశించటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో స్కాలర్‌షిప్స్ మొత్తాన్ని విడుదల చేయటానికి విద్యార్థి బ్యాంకు ఖాతా ఆధార్‌సీడింగ్, డిబిటి యాక్టివ్ తప్పనిసరి అని అన్నారు. ఈ విషయంలో జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పిజి, ప్రొఫెషనల్, ఇంజనీరింగ్, ఇతర కళాశాలల ప్రిన్సిపల్స్ అందరు మీ కళాశాల బిసి, ఇబిసి విద్యార్థులకు చేయించాలని, ప్రిన్సిపాల్స్ 2025-2026విద్యా సంవత్సరంకు ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన బిసి, ఇబిసి విద్యార్థుల దరఖాస్తు ఫారాలకు సంబంధిత దృవీకరణ పత్రాలు జతచేసి మేడ్చల్ జిల్లా బిసి అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని మేడ్చల్ జిల్లా బిసి అభివృద్ధి అధికారి టి.ఝాన్సీరాణి సూచించారు. అదే విధంగా పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ పద్దతి కింద నమోదు చేసుకున్న విద్యార్థుల బ్యాంకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్‌పిసిఐ.ఓఆర్‌జి.ఇన్ పోర్టల్ ద్వారా డిబిటి కోసం వారి ఆధార్ నెంబరును బ్యాంకు ఖాతాతో సీడింగ్ చేయాలని తెలియజేయాలన్నారు. వారి బ్యాంకు ఖాతానెంబర్‌తో ఆధార్ నెంబర్‌ను సీడ్‌చేయటానికి వారి బ్యాంకు బ్రాంచ్‌ను సంప్రదించాలని సూచించారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

**ప్రజావాణి ఫిర్యాదులు**

## త్వరగా పరిష్కరించాలి

**వికారాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రజా ఫిర్యాదుల ు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల ు కలెక్టర్‌తో పాటు ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్, డీఆర్‌డిఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు అట్టి ఫిర్యాదుల ు సంబంధిత అధికారులు దరఖాస్తుల ు పెండింగ్‌లో ఉంచకుండా ప్రజ ల సమస్యల ు సత్వరమే పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ దిశగా..

(మొదటి పేజీ తరువాయి)

సంస్కృతికి చరమగీతం పాడాలని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) గుర్తించింది. పలు జాతీయ పార్టీల అనుబంధ సంస్థల మాదిరిగా క్రమశిక్షణ గల సైనికులను తీర్చి దిద్దాలని నిర్ణయించింది. ముందుగా దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులను సుశిక్షితులుగా తయారు చేస్తోంది.

కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులను సుశిక్షితులుగా తయారు చేస్తోంది. అందులో భాగంగా గత మూడు రోజులుగా వికారాబాద్ అనంతగిరి హరిత రిసార్టులో సంఘటన సృజన్ అభియాన్ శిబిరం సాగుతోంది. మరో వారం రోజుల పాటు రెండు రాష్ట్రాలకు చెందిన 70 మంది డీసీసీ అధ్యక్షులకు శిక్షణ ఇవ్వనున్నారు. కార్యకర్తలను సైనికులుగా తీర్చి దిద్దాలన్న లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు శిక్షణ ఇస్తున్నారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగం చేశారు. పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేస్తూనే.. కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ వేదిక మాత్రమే కాదని, అంటరానితనం మరియు కుల వివక్ష నిర్మూలనకు పోరాడిన సామాజిక సంస్కరణల ఉద్యమం అని అన్నారు. దేశంలోని సామాజిక, ఆర్థిక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆయనను ప్రధానిని చేసే లక్ష ్యంతో ఇరు రాష్ట్రాల అధ్యక్షులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ వేదిక మాత్రమే కాదు, అంటరానితనం మరియు కుల వివక్ష నిర్మూలనకు పోరాడిన సామాజిక సంస్కరణల ఉద్యమమని, వైకాం, చౌదర్ సత్యాగ్రహాల నుండి నేటి వరకు సామాజిక సమానత్వం కోసం కాంగ్రెస్ నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ గస్పందించిన తీరు ఆయనలోని సామాజిక స్పృహకు నిదర్శనమన్నారు. వివక్ష ఎక్కడ ఉన్నా బాధితుల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు రాహుల్ అని కొనియాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 17, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, భూ సంస్కరణలు మరియు సబ్ ప్లాన్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలు కాంగ్రెస్ హయాంలోనే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. రాజ్యాంగ విలువలను కాపాడటంతోపాటు సామాజిక న్యాయం అందించడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని పిలుపు నిచ్చారు.

## ఉల్లాసంగా .. ఉత్సాహంగా

(మొదటి పేజీ తరువాయి)

వ్యాయామం, యోగా శిక్షణ ఇస్తున్నారు. అల్పాహారం తర్వాత 9.30 గంటల నుంచి తరగతులు మొదలు పెడుతున్నారు. 11 గంటలకు టీ బ్రేక్ ఇస్తున్నారు. మళ్లీ తరగతులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం లంచ్ బ్రేక్ కేవలం గంట వ్యవధి మాత్రమే ఇస్తున్నారు. 2 గంటల నుంచి తరగతులు పునఃప్రారంభిస్తారు. 4 గంటలకు టీ బ్రేక్, స్నాక్స్ అనంతరం సాయంత్రం 7 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. సాయంత్రం కాలక్షేపం కోసం కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేశారు. ఇలా ఉండగా శిబిరంలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వచ్చినా అందుబాటులో వైద్య బృందం, మందులు, ఇంజెక్షన్లు ఏర్పాటు చేశారు. ఒక అంబులెన్స్ సౌకర్యం కూడా కల్పించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన క్యాటరింగ్ సిబ్బంది రుచికరమైన వంటకాలు వండి పెడుతున్నారు. రోజూ మధ్యాహ్నం, రాత్రికి మాంసాహారం అంద జేస్తున్నారు.

## ప్రజావాణికి 43 ఫిర్యాదులు

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు అందాయి. ప్రజల నుంచి వచ్చిన వివిధ శాఖలకు సంబంధించిన వినతిపత్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమాన్ని కేవలం ఫిర్యాదులు స్వీకరించే వేదికగా కాకుండా సమస్యలకు పరిష్కారాలు చూపే వేదికగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చే ప్రజలకు అవసరమైన మార్గదర్శనం, సహకారం అందించడంలో అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. రెవెన్యూ శాఖకు చెందిన ఫిర్యాదులు22ఇతర శాఖలకు సంబంధించినవి 21మొత్తం 43 ఫిర్యాదులు అందాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

**అక్రిడిటేషన్ కార్డుల వ్యవహారాన్ని**

## ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

**ఎమ్మెల్యే శంకర్ హామీ**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ప్రతినిత్యం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్న బాధ్యతగల జర్నలిస్టులకు అర్హులైన వారందరికీ అక్రిడేషన్ ప్రభుత్వ కార్డులు అందుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు జె రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రచార కమిటీ సభ్యులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు జర్నలిస్టుల అక్రిడేషన్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ), సీనియర్ జర్నలిస్టు కస్తూరి రంగనాథ్, రాకేష్, సాయి రెడ్డి, బూరుగుల రమేష్, మల్చలం రమేష్, షకీల్, రియాజ్, జగన్, విష్ణు, రవితేజ, రాకేష్, శివ, ఆవుల రమేష్, సమీ, నరేందర్, భాస్కర్, శ్రావణ్ గౌడ్ తదితరులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ వినతిపత్రం స్వీకరించి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను ఆకలింపు చేసుకొని వారికి తగిన విధంగా గౌరవమర్యాదలతో వారికి కావలసిన రీతిలో నూతన నిబంధనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలను వివరాలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ వార్డు మెంబర్లకు శిక్షణ

**కందుకూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామపంచాయతీ వార్డుసభ్యులకు పంచాయతీ రాజ్ చట్టంపై అవగాహన కల్పించడానికి ఈనెల 23వ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు శిక్షణాతరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు కందుకూరు ఎంపిడిఓ సరిత తెలిపారు. మండల పరిధిలోని 35 గ్రామపంచాయతీలను మూడు బ్యాచులుగా ఏర్పాటు చేసి ఆయాగ్రామాలకు సంబంధించిన వార్డు మెంబర్లకు మండల కేంద్రంలోని సమావేశమందిరంలో ఐదు రోజుల చొప్పునశిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరి గిందని ఎంపిడిఓ తెలిపారు. మొదటి విడత ఈనెల 23వ తేదీ నుండి 27వతేదీ వరకు మండలపరిధిలోని అగర్మియా గూడ, ఆకుల మైలారం, అన్నోజిగూడ, బాచుపల్లి, బైరా గుడా, బేకరి కంచ, బేగంపేట, చిప్పలపల్లి, దెబ్బడగూడ, దాసర్లపల్లి, దాసర్లపల్లి తండా, దావూద్ కూడా తండా గ్రామాలకు సంబంధించి వందమంది వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు .అదేవిధంగా రెండవ విడత మార్చి 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు, మూడవ బ్యాచి వారికి 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు వార్డు మెంబర్ల శిక్షణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాలకు సంబంధించి తదుపరి వివరాలు తెలియజేయడం జరుగుతుందని సూచించారు.



ఎలిమినేడులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి

## పేదలకు సొంతింటి కల సాకారం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరడమే కాంగ్రెస్ లక్ష్యం అని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండలపరిధిలోని ఎలిమినేడు గ్రామం లో కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల స్థలాల్లో ఆయన ముగ్గుపోసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంకాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..గత ప్రభుత్వం పేదలను గాలికొదిలేసిందని, కానీ సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. తమకు నీడ కల్పించి నందుకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద యాదమ్మ, పట్నం శివశంకర్, కొట్టముల రాజు, పిట్టల యాదగిరి, ఇక్క మహేందర్, గట్టు జంగయ్య, గ్రామ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

**అనుమతులు లేని కార్పొరేట్ కళాశాలపై**

## చర్యలు తీసుకోండి

**బి. నందకిషోర్**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కొనసాగుతున్న టూరోటో కార్పొరేట్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు బి. నందకిషోర్ డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకయ్య నాయక్‌కు ఫిర్యాదు చేశారు. కనీసం కాలేజీ కోడ్ కూడా లేకుండా, నిబంధనలను తుంగలో తొక్కి అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో టూరోటో యాజమాన్యం ఆటలాడుతోందని మండిపడ్డారు. కేవలం లాభార్జనే ధ్యేయంగా నడుస్తున్న ఎటువంటి గుర్తింపు లేని కళాశాలలపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఐఈఓకు విన్నవించారు.



టూరోటో కళాశాల అక్రమాలపై డిఐఈఓ వెంకయ్య నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు నందకిషోర్.

**రజక కుటుంబానికి**

## ప్రభుత్వం అండగా నిలబడాలి

**అగ్రకుల దురహంకార దాడికి నిరసనగా ధర్నా**

**మాడ్గుల, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** రజకులపై అగ్రకుల దురహంకారంతో జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ రజక, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఇర్విన్ గ్రామ చౌరస్తాలో శనివారం భారీ ధర్నా నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామానికి చెందిన రజకులు గణేష్, చంద్రకళ, మోనికలపై జరిగిన దాడికి నిరసనగా ఈ ఆందోళన చేపట్టారు.టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారనే నెపంతో కుల దురహంకారంతో అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాలవారు రజక కుటుంబంపై అమానుషంగా దాడి చేయడం అత్యంత బాధాకరమని నాయకులు పేర్కొన్నారు. రెండు నెలల పసిబిడ్డను కాలితో తన్ని చంపిన ఘటన మానవత్వానికి మచ్చగా అభివర్ణించారు.వెంటనే నిందితులపై హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దాడి జరిగి నాలుగు రోజులు గడిచినా నిందితులను అరెస్టు చేయక పోవడం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రజక కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి న్యాయం చేయాలని కోరారు. ధర్నా సందర్భంగా నినాదాలు చేస్తూ వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ సీజ్

**ధారూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** అటవీ సంపదను అక్రమంగా కొల్లగొడుతున్న వారిపై ధారూర్ అటవీ శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. రేంజ్ పరిధిలోని నాగసముందర్ అటవీ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను అటవీ శాఖ సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ ట్రాక్టర్ తిమ్మనగర్ గ్రామానికి చెందినదిగా అధికారులు గుర్తించారు. వెంటనే సదరు వాహనాన్ని స్వాధీనం చేసుకుని ధారూర్ అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ధారూర్ రేంజ్ అధికారి శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతంలో ప్రకృతి సంపదను కాపాడటమే తమ ప్రాధాన్యత అని, ఇసుకను అక్రమంగా తరలించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అట్టి ట్రాక్టర్ యజమానిపై ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అడవిలో ఎటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా సహించేది లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం

**శ్రీవారి ఆలయంలో...**

# బాలాలయ ప్రతిష్టా మహోత్సవం



తిరుచ్చి వాహనంపై ఊరేగుతున్న స్వామివారు

**కొడంగల్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** పేదల పెన్నిధిగా పేరుగాంచిన, రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలో బాలాలయ ప్రతిష్టా మహోత్సవం భక్తుల కొలాహలం మధ్య ప్రారంభమైంది. 4రోజులపాటు కొనసాగనున్న బాలాలయ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సోమవారం ఆలయంలో అంకుర్పారణతో మొదలుకొని సాయంత్రం శ్రీవిశ్వక్సేన స్వామి తిరుచ్చి వాహనంపై దేవాలయం నుండి ప్రధానరహదారి మీదుగా బస్టాండ్ సమీపంలో గల పారువేట మండపానికి చేరుకున్నారు. అనంతరం అక్కడే తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు, వేదబ్రహ్మణోత్తములచే మండపంలో పుట్టమన్ను సేకరించి పుణ్యాహవచనం, మేధిని పూజ, అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. అంకురార్పణ కార్యక్రమంతో బాలాలయ ప్రతిష్టా మహోత్సవం ప్రారంభమైనట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్, ఆలయ ధర్మకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## శామీర్‌పేటలో ఘనంగా శ్రీమల్లిఖార్జునస్వామి జాతర

**..కల్యాణోత్సవం..అగ్నిగుండాలు..బోనాల ఊరేగింపు**

**..జరిగిన ప్రత్యేక పూజలు..పాల్గొన్న భక్తజనం**



శామీర్‌పేటలో శ్రీమల్లిఖార్జునస్వామి జాతర సందర్భంగా బోనాల ఊరేగింపుతో వెళ్లి శ్రీస్వామి వారికి సమర్పించిన మహిళలు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** శామీర్‌పేటలో శ్రీమల్లిఖార్జునస్వామి (శ్రీమల్లన్న) జాతర సోమవారం ఘనంగా జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. పెద్ద గొల్ల యాదవ సంఘం, ఆలయ చైర్మన్ చీర్ల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో జాతర ఘనంగా జరిగింది. ఆలయంలో ఒగ్గు కళాకారులు ఒగ్గుకథ కార్యక్రమాన్ని నిర్వ హించారు. అదే విధంగా ఆలయ ప్రాంగణంలో శ్రీమల్లిఖార్జునస్వామి కల్యాణోత్సవం ను కన్నులపండుగగా ఘనంగా నిర్వహిం చారు. ఆ తరువాత అగ్నిగుండాలు తొక్కే కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీమల్లిఖార్జునస్వామి వారికి బోనాల ఊరేగింపుతో భక్తులు, మహిళలు వెళ్లి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఒడిబియ్యంను సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. జాతరను పురస్కరించుకుని శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముందుగా అన్నప్రసాదంను శ్రీస్వామి వారికి మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, పలువురు పెద్దగొల్ల యాదవ సంఘం సభ్యులు సమర్పించి ఆ తరువాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు జాతరలో పాల్గొన్న వారు అన్నప్రసాదంను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పెద్దగొల్ల బత్తుల సత్తయ్య, బండారి మామిండ్ల రాజు, ఆలయ చైర్మన్ చీర్ల శ్రీనివాస్‌యాదవ్, కోశాధికారి చీర్ల దర్శన్‌యాదవ్, మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, సొసైటీ మాజీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, పలువురు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన వారిలో మాజీ సర్పంచు బత్తుల కిషోర్‌యాదవ్, చీర్ల బాల్‌రాజ్, చీర్ల ప్రకాశ్, చీర్ల శ్రీనివాస్, చీర్ల కుమార్, చీర్ల సత్యనారాయణ, చీర్ల వెంకటేశ్, చీర్ల రమేశ్, చీర్ల మహేందర్‌లు భక్తుల కోసం అన్నదానంను ఏర్పాటు చేశారు. ఈ జాతరను పురస్కరించుకుని మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు దాసరి బాబు, ఎం,ఐలయ్యయాదవ్, వంగ వెంకట్‌రెడ్డి, వంగ భూమిరెడ్డి, మాజీ ఉపసర్పంచు నర్ల రమేశ్‌యాదవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



శ్రీమల్లిఖార్జునస్వామి కొలువు దీరి పూజలు అందుకున్న దృశ్యం



జాతర సందర్భంగ శ్రీస్వామి వారికి నైవేద్యం సమర్పించటానికి వెళుతున్న మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్,పాల్గొన్న పెద్దగొల్ల యాదవ సంఘం సభ్యులు తదితరుల



అలియాబాద్ గ్రామంలో శ్రీమల్లిఖార్జునస్వామి జాతర సందర్భంగా దర్శించుకున్న అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంటం శిరీషకృష్ణారెడ్డి, పాల్గొన్న కౌన్సిలర్లు, నాయకులు,సభ్యుల,భక్తుల దృశ్యం

## అలియాబాద్, తుర్కపల్లి గ్రామాల్లోనూ ..

**శామీర్‌పేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** అలియాబాద్, తుర్కపల్లి గ్రామాల్లో సోమవారం శ్రీమల్లిఖార్జునస్వామి జాతరలు ఘనంగా జరిగాయి. శామీర్‌పేట మండలంలోని మున్సిపల్ కేంద్రమైన అలియాబాద్ గ్రామంలో, అదే విధంగా తుర్కపల్లి గ్రామంలోనూ శ్రీమల్లిఖార్జునస్వామి జాతరలు ఘనంగా జరిగాయి. శ్రీస్వామి వారి కల్యాణోత్సవాలు, అగ్నిగుండాల కార్యక్రమం, బోనాల ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు,భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ జాతరలను పురస్కరించుకుని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంటం శిరీషకృష్ణారెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు గురకల దీపసాయికృష్ణ, ముద్దం సుదాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తంటం యాదగిరి, జి.ఉపేందర్‌రెడ్డి, యాదవ సంఘం, కురుమ సంఘం నాయకులు, సభ్యులు,అలియాబాద్, తుర్కపల్లి గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి

**గుడిసెల కాలనీలోమోలిక సదుపాయాలు కల్పించాలి..**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్**

**కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

**చేవెళ్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** చేవెళ్ల పట్టణంలో సర్వే నెంబరు 75 లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూములు 2022 లో నియోజకవర్గంలోని నిరుపేదలందరూ కలిసి సిపిఐ జెండా పట్టుకొని గుడిసెలు వేసుకున్నారు నాలుగు సంవత్సరాలు అయినా నేటికీ పట్టాలు ఇవ్వలేదని వారందరికీ ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని వారు నివాసం ఉండే గుడిసెల కాలనీలో మోలిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య డిమాండ్ చేశారు శంకర్పల్లి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 500 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారు కానీ ,స్థలాలు నేటికి చూపించలేదు. చేవెళ్లలో పట్టాలు ఇవ్వాలి, శంకర్పల్లిలో ఇండ్ల స్థలాలు చూపించాలని, డిమాండ్ చేస్తూ సిపిఐ చేవెళ్ల నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం కాదు చిత్తశుద్ధి ఉంటే చేవెళ్ల పట్టణంలో పేదలు గుడిసెలు వేసుకొని నాలుగు సంవత్సరాలుగా ఇంటి స్థలం సర్టిఫికెట్ కోసం ఎదురుచూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారందరికీ పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు మోకిలా పొన్నగుట్ట తండాలో గిరిజన రైతుల భూములను ల్యాండ్ పోలింగ్లో తీసుకున్న ప్రభుత్వం వారికి కేటాయించాల్సిన 800 గజాల స్థలాన్ని ఇవ్వకుండా వీరి పేరుతో ఉన్న భూమికి సంబంధం లేని వ్యక్తులకు ఎంజాయ్మెంట్ సర్వేలో వారి పేర్లను చేర్చి ఒరిజినల్ గిరిజన రైతులకు అన్యాయం చేయడం తగదని తక్షణమే ఒరిజినల్ రైతుల పేర్లను జాబితాలో చేర్చి ఎనిమిది వందల గజాల స్థలాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ధర్నాలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు ధర్నాలో మాట్లాడారు పేదలకు న్యాయం జరిగే వరకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం వడ్ల సత్యనారాయణ బాతరాజు నరసింహ సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ శంకర్‌పల్లి మండల కార్యదర్శి పి సుధీర్ జిల్లా సమితి సభ్యులు మంజుల సుధాకర్ గౌడ్ సక్రు నాయక్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు గుడిసెలు వేసుకున్న నిరుపేదలు సుమారు 200 మంది ఈ ధర్నాలో పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న సిపిఐ నాయకులు



మేడ్చల్ తహసీల్దార్ భూపాల్‌కు వినతి పత్రం అందజేస్తున్న వంజరి కులస్తులు

## వంజరి కులస్తుల నిరసన

**మేడ్చల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

వంజరి సమాజానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం ముందు మేడ్చల్ వంజరి సంఘం ప్రధాన కార్యదర్శి ఎదుగని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలతో నిసరన వ్యక్తం చేశారు. అనంతరం తమ న్యాయమైన డిమాండ్‌ను నెరవేర్చాలని తహసీల్దార్ భూపాల్‌కు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 47 సంవత్సరాలు మా సమాజం విద్య, రాజకీయ, సామాజిక, ఆర్థిక వివక్షకు గురవుతున్నదని, మాకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించి న్యాయమైన ఎస్టీ హోదాను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంజరి సంఘం సభ్యులు చంద్రశేఖర్, సన్నీ కుమార్, లింగం, కిరణ్, రాజేశ్వర్, ప్రమోద్, వంశీ విజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన ఎల్లంపేట మున్సిపల్ పాలకవర్గం

**మేడ్చల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపల్ పాలకవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్ పర్సన్ శ్రీదేవి, వైస్ చైర్మన్ రజిత, కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారిని మున్సిపల్ కమిషనర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, పార్టీలకతీతంగా కౌన్సిలర్లందరికి కలుపుకుని ముందుకు సాగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతానని ఈ సందర్భంగా చైర్మన్ శ్రీదేవి అన్నారు. అభివృద్ధిలో తనకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. అనంతరం నాయకులు పాలకవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు హజరు కాగా కాంగ్రెస్ కౌన్సిలర్లు మాత్రం కార్యక్రమంలో హజరు కాలేదు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, జగన్ గౌడ్, వెంకటేష్, దర్శన్, శ్రీనివాస్, హరిబాబురెడ్డి, పుష్పరెడ్డి, విశ్వశాంతి కొండల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జగన్‌రెడ్డి, రాజు నాయక్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొలువు దీరిన ఎల్లంపేట మున్సిపల్ పాలకవర్గ సభ్యులు



హస్నాబాద్‌లో సిసి రోడ్ల పనులను ప్రారంబిస్తున్న మున్సిపల్ చైర్మేన్

## అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

**-మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్**

**కొడంగల్,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతున్నదని మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని హస్నాబాద్‌లో రెండు సిసిరోడ్ల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పద్మమ్మతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు.గత బిఆర్ఎస్ 10 ఏళ్ళపాలనలో డబుల్ బెడ్‌రూం పథకంలో ఏ ఒక్కరికీ ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.మరోపక్క అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు,గృహజ్యోతి,మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం,సన్న బియ్యం పంపిణీతో ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూర్పు భీములు,ఉపసర్పంచ్ గోపాల్ ఆనంద్‌లతో పాటు ప్రజాప్రతినిధులు,యువకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతికార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

**: మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**

**చౌడపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మంధిపల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త సంటి జంగయ్య మృతిచెందడంతో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సోమవారం జంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,పార్టీ తంపున అన్ని విధాలుగా అండగా ఉంటామని మహేష్ రెడ్డి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అద్యక్షుడు సుధాకర్ రెడ్డి , మఠం రాజశేఖర్ ,నర్సిములు తదితరులు ఉన్నారు.



కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

## డెడ్లిఫ్ట్ బెంచ్‌ప్రెస్‌లో జీవల్‌రెడ్డి మొదటి స్థానం

**మేడ్చల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** డెడ్లిఫ్ట్ బెంచ్‌ప్రెస్ జిల్లా విభాగంలో గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకోయ గ్రామానికి చెందిన కందాడి జీవల్‌రెడ్డి మొదటి స్థానం సాధించాడు. నగరంలోని ఉప్పల్‌లో డబ్ల్యుపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న ఆయన ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచాడు.



మొదటి స్థానం సాధించిన కందాడి జీవల్‌రెడ్డి

## ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

**చేవెళ్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** చేవెళ్ల మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు భూమి పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలో మొత్తం రైతులు 32,650 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కి అర్హులుగా ఉన్నారని అందులో 15350 మంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు మిగిలిన 17,300 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపినారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపినారు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకునే సమయం లో రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు, ఆధార్కు లింక్ అయినా మొబైల్ నెంబరు, వెంట తీసుకురావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సమీప వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర గాని లేదా మీసేవ కేంద్రాలలో పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన రైతులకు 12 అంకెల యూనిక్ ఐడి నంబరు అందజేయబడుతుంది ఆ నంబర్ ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**షాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా ఒకరికి గాయాలైన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని హైతాబాద్ గ్రామానికి చెందిన దాసరి అజయ్ (19), ఉదయకిరణ్ (19), అజాన్ (19) ముగ్గరు కలిసి 22వ తేది ఆదివారం సాయంత్రం చేవెళ్ల కు వెళ్లి ఆదివారం రాత్రి ఇంటికి వస్తుండగా నాగర్గూడచౌరస్తావద్ద లారీ కంటెనర్ ఢీకొనడంతో అజయ్, ఉదయ్ కిరణ్ అక్కడిక్కడే మృతి చెందారు. అజాన్‌కు కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు చూసి వారి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఆజాన్‌ను నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఉదయ్ కిరణ్ తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.